01ATP05F_01ATP05F.qxd 05-03-2023 PM 11:00 Page 1





# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 06 మార్చి 2023 | పేజీలు : 04


# సింహ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన ఖాద్రీశుడు



సింహవాహనంపై ఊరేగిన నారసింహుడు

**కదిరి టౌన్, మార్చి 5 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీహరి సింహవాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా శ్రీవారి నిత్య కైంకర్యములు, హోమాలు, నివేదన, నైవేద్యాలను పూర్తి చేసుకుని యాగశాల నుంచి నారసింహున్ని, సింహ వాహనంపై ప్రధాన అర్చకులు ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఇఒ పట్టెం గురుప్రసాద్‌లు శ్రీవారిని తిరుమాడ వీధులలో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సింహవాహనానికి ఉభయకారులుగా కీర్తిశేషులు మట్టం నరసింహయ్య, భాగ్యమ్మ కుమారులు, టెంపుల్ సిబ్బంది ఎ.కృష్ణమోహన్ సన్స్ పాలవాయి బెంగుళూరు మాడిశెట్టి వీరయ్య, నిరంజన్, నిర్మలమ్మ, మాడిశెట్టి నరసయ్య, విజయలక్ష్మిలు ఉభయ దారులుగా వ్యవహరించారు.

## రిజర్వాయర్లు, చెరువులకు

# నీళ్లు ఇచ్చిన ఘనత మాదే

-ఎమ్మెల్యే అయిన తరువాత రిజర్వాయర్లు ఎండిందే లేదు -ప్రజాసంక్షేమపాదయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**పెద్దపప్పూరు, మార్చి 5 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గంలోని రిజర్వాయర్లు, చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత మాకే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే కాకముందు చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట రిజర్వాయర్లలో నీరు లేక ఎప్పుడూ ఇసుక కనబడేదని తాను ఎమ్మెల్యే అయిన తరువాత గడిచిన మూడేళ్లలో రిజర్వాయర్లు నీటితో కళకళలాడుతున్నాయన్నారు.

ఈ రోజు గర్వంగా చెబుతున్నాము రిజర్వాయర్ల్‌కు నీరు ఇచ్చిన ఘనత మాదేనన్నారు. మండలంలోని బొందలదిన్నె, పెద్దఎక్కలూరు, కొండాపురం మీదుగా చెర్లోపల్లి వరకు ఆదివారం ప్రజాసంక్షేమపాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా చెర్లోపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభావేదికపై ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు పెద్దపప్పూరులో పాదయాత్ర చేసేటప్పుడు రైతులు కేవలం సాగునీరు కావాలన్నారు. ముచ్చుకోట రిజర్వాయర్ నీరు లేక మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, చిక్కేపల్లి, నామనాంకపల్లి, అమ్మలదిన్నె రైతులు పంటలుసాగు చేసుకోలేని దుస్థితిలో వున్నారన్నారు. బోరు బావులు తవ్వి లక్షలాది రూపాయల అప్పులపాలయ్యాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో రిజర్వాయర్‌కు నీరు అందించి ఆదుకోండని కోరారన్నారు. ఎన్నికల ముందు రిజర్వాయర్లు నీటితో నింపుతామని హామి ఇచ్చి ఎమ్మెల్యే అయిన తరువాత గడిచిన మూడేళ్లలో ఏనాడు రిజరా వ్యయర్‌లో నీరు లేకుండా చేసిందిలేదని తెలిపారు. ప్రతి ఏడాది రిజర్వాయర్లకు నీరు అందించి రైతులను ఆదుకుంటామన్నారు. చాగల్లు రిజర్వాయర్‌పై వెళితే ఇసుక కనబడేదని కానీ ఈనాడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే అయిన తరువాత చాగల్లు ప్రాజెక్ట్ ఎండిందే లేదన్నారు. అలాగే రైతులకు పెద్దఎత్తున ఇన్సూరెన్స్ అందించిన ఘనత కూడా మాకే దక్కుతుందన్నారు. దాదాపు 158 కోట్లు తాడిపత్రి నియోజకవర్గంలోని రైతులకు ఇన్సూరెన్స్ రూపంలో అందించామన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా రాజీ పడలేదన్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జెడ్‌పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్‌ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, రాముడు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం

- రాష్ట్రంలో 98 శాతం సంక్షేమ పథకాలు అమలు
- ప్రజాసంక్షేమయాత్రలో మాజీ మంత్రి శంకర్‌నారాయణ



ప్రజా సంక్షేమపాదయాత్రకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి శంకర్‌నారాయణ

**పెద్దపప్పూరు, మార్చి 5 ప్రభాతవార్త**

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మాజీ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఆదివారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమపాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి సభావేదికపై మాట్లాడుతూ మేనిఫెస్టోలో తెలిపిన విధంగానే రాష్ట్రంలో 98 శాతం సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమపార్టీగా వైసిపి కొనియాడబడుతోందన్నారు. తాడిపత్రి ప్రాంతంలో 158 కోట్ల పంట ఇన్సూరెన్స్‌ను రైతులకు అందించిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో తాను జిల్లా అధ్యక్షునిగా వున్నప్పుడు పెద్దపప్పూరు మండలానికి వచ్చానని అప్పుడు కేవలం 10, 20 మంది బిక్కుబిక్కుమంటూ వైసిపి నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. అలాంటిది ప్రస్తుతం జె.సి సోదరులు బిక్కుబిక్కుమంటూ తిరగాల్సిన పరిస్థితులు ఈ ప్రాంతంలో నెలకొన్నాయన్నారు. కేవలం జె.సి సోదరులు 30 ఏళ్ల అధికారంలో వుండి దౌర్జన్యాలు, దుర్మార్గాల వల్లనే ఈ పరిస్థితులు వాళ్లకు వచ్చాయన్నారు.

ఈనాడు సంక్షేమ పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటికి చేరుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్రంలో సంక్షేమ పథకం అందుతోందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవన్నారు. మరోసారి వైసిపి పార్టీని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

**తనకల్లు, మార్చి 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొక్కంటి, బాలసముద్రం, టి.సదుం, తనకుల్ల 1,2,3 సచివాలయాల పరిధిలో ప్రజాప్రతినిధులతో గృహ సారథులతో, సచివాలయ కన్వీనర్‌లతో మరియు వైకాపా నాయకులు, కార్యకర్తలతో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా ఎంవి రామచంద్రారెడ్డిలను శాసన మండలి అభ్యర్థులుగా ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. శాసనమండలి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై వైకాపా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ అంశాలన్నీ ఓటర్లుతో చర్చించి అత్యంత మెజార్టీని సాధించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాబోవు రోజులలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలన్నారు. మీ మీ పరిధిలో గల ఓటర్లను పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చే బాధ్యతను చేపట్టాలని, కేవలం ఎనిమిది రోజుల సమయం మాత్రమే ఉన్నందున ఒకటికి రెండుసార్లు ఓటర్లను కలవాలన్నారు. ఇదంతా కూడాప్రతి ఒక్కరి సహకారంతోతూ సాధ్యమవుతుందన్నారు. సమిష్టి కృషితోనే వైకాపా పార్టీ అభ్యర్థులను అఖండమైన మెజార్టీతో గెలిపించుకునేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ సుజాతమ్మ, చిన్నపరెడ్డి, ఎంపిటిసి హిమధర్‌రెడ్డి, అగ్రిబోర్డు చైర్మెన్ కొండా మల్లికార్జున, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ పూల శీన, కె. రహంతుల్లా, పి సిద్దారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ఎన్.వెంకటనారాయణ, జి.జనార్ధన్‌రెడ్డి, ఏ.రమణారెడ్డి, ఎస్.రెడిఫీరా, ఎన్ నారాయణ, ఈ శ్రీనివాసులు, సుధాకర్, మీనాకుమారి, రామాంజులమ్మ, సిసుధాకర్ మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

# సైక్లింగ్ వల్ల మంచి ఆరోగ్యం

-ఆరోగ్యసూత్రాలను తప్పక పాటించాలి -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 05, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని, జీవన విధానంలో సైక్లింగ్ ఒక భాగంగా చేసుకోవడం వల్ల మంచి ఆరోగ్యంతో ఉంటారని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య శాఖ, బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని ఎనుములపల్లి వినాయక సర్కిల్ నుండి సత్యమ్మ కూడలి వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో మంచిదని, నడక, సైక్లింగ్ లాంటివి ప్రతి ఒక్కరూ చేయాలని, నార్వే, స్వీడన్, డెన్మార్క్ దేశాలలో పిల్లలు పాఠశాలలకు వెళ్ళాలన్నా, తప్పనిసరిగా నడక లేక సైక్లింగ్ మాత్రమే చేస్తారన్నారు. జీవితాంతం ఎవరైతే సైకిల్ తొక్కుతారో వారు 100 సంవత్సరాలు ఎలాంటి డయాబెటీస్, గుండెజబ్బులు, రాకుండా హాయిగా బ్రతుకుతారని, అందరూ సైక్లింగ్‌ని జీవితాంతం విడువరాదని, చిన్నచిన్న పనులకు వెళ్ళే టప్పుడు సైకిల్‌ని ఉపయోగించాలన్నారు. పిల్లలందరూ ఆరోగ్యకరమైన అలవాట్లను జీవితాంతం కొనసాగిస్తే ఎలాంటి జబ్బులబారిన పడకుండా మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖాధ్వర్యంలో హెల్దీ ఉమెన్-హెల్దీ ఇండియన్ అనే థీమ్‌తో సైక్లింగ్ ర్యాలీ నిర్వహజంచడం జరిగిందన్నారు. ఆడపిల్ల యుక్తవయస్సుకు వచ్చిన తరువాత రకరకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారని, సైక్లింగ్ లాంటి చిన్న వ్యాయామం చేస్తే ఆరోగ్యంలో ఎంతో మార్పు వస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలు ఉంటే భారతదేశం ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని, ఇంట్లో ఆడవాళ్ళు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం సమాజం, దేశం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఆడవాళ్లు ఎలాంటి మొహమాటాలకు వెళ్ళకుండా సైక్లింగ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, జిల్లా మలేరియా అధికారి డా.కుళ్ళాయప్ప నాయక్, సిహెచ్‌ఓ నగేష్, సూపర్‌వైజర్ రామ్మోహన్, లక్ష్మినాయక్, రమణయ్య, చంద్రకళ, నాగరత్నమ్మ, రెడ్ క్రాస్ మమెంబర్ రాజా, గోపి, రమణ, గోపాల్ రెడ్డి, రమణారెడ్డి, చంద్రనాయక్, బ్రహ్మకుమారీలు లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఆజాద్, డిఎంహెచ్‌ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



సైక్లింగ్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బసంతకుమార్

# విద్యుత్తు శాఖ నిర్లక్ష్యం...ప్రజలకు ప్రాణసంకటం

- నిద్ర మత్తులో అధికారులు - శాఖా పరంగా తాత్సారం - ప్రజలకు శాపం
- సిథిలావస్తలో విద్యుత్తు స్థంబాలు - మనుషలకు తగులుతున్న విదుత్తు తీగెలు - ప్రాణాలు పోయిన స్పందన ఏదీ

**డి.హిరేహాళ్ మార్చి 5 ప్రభాతవార్త**

విద్యుత్తు శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. గ్రామీణులు విద్యుత్తు శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండ పోయింది. ఆ శాఖ నిర్లక్ష్యంకు తాత్సారం తోడు కావడంతో తరుచూ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రజల ప్రాణాల పాలిట శాపంగా మారింది. పలు గ్రామాల్లో విద్యుత్తు స్థంబాలు శిథిలావస్తకు చేరుకోవడంతో ప్రమాదం ఎప్పుడు ఏరూపంలో సంభవిస్తుందోనని పలు గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో ఉంచుకుని భయం గుప్పెట్లో కుంగిపోతూ దినదిన గండంగా కాలం వెళ్ళ దీస్తున్నారు. ప్రజలు ప్రమాదపుటంచల్లో జీవనం సాగిస్తున్నా అటు విద్యుత్తు శాఖ అధికారులకు, సిబ్బందికి, ఇటు ప్రజా ప్రతినిధులకు చీమ కుట్టినట్టుగా లేదన్న విమర్శలు ప్రజల నుండి వినవస్తున్నాయి.



సిథిలావస్థలో విద్యుత్తు స్థంభం



మనుషులకు తగిలేంత ఎత్తులో వేలాడుతున్న విద్యుత్తు తీగెలు

### సమస్య ఎక్కడ ఉత్పన్నమైంది

వివరాల్లోకి వెళ్తే జిల్లా పరిధిలోని రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాళ్ మండలంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని 16 పంచాయతీల్లోని 30 గ్రామాల్లోని ప్రజలు నిత్యం ఏదోరూపంలో విద్యుత్తు ప్రమాదాలకు గురవుతుంటారు. ఈ ఘటనలతో కొందరు ప్రాణాలు కోల్పోగా మరికొందరు విద్యుదాఘాతంకు గురై వేలాది రూపాయలు ఆసుపత్రులకు వెచ్చించి ప్రాణాలను నిలుపుకుంటున్నారు. మండల పరిధిలోని చెర్లోపల్లి, గొడిసెలపల్లి, డి.హిరేహాళ్, ఓబుళాపురం, నాగలాపురం, మురడి తదితర గ్రామాల్లో 280 కాలం చెల్లిన విద్యుత్తు స్థంబాలు ఉన్నాయి. పలు విద్యుత్తు స్థంబాలు సిమెంటు పెచ్చులూడి ఇనుప చువ్వలతో దర్శనమిస్తూ ప్రమాదాలకు సంకేతంగా కనిపిస్తుండగా మరికొని విద్యుత్తు స్థంబాలు కింద బాగం సిమెంటు పూర్తిగా దెబ్బతిని ఊడి వేలాడుతు కంటికి కనిపిస్తున్నా ఆ శాఖ అధికారులు, సిబ్బందిలో స్పందన లేదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు తీగెలు మనుషులకు అందేంత ఎత్తులో వేలాడుతూ (లూజ్ లైన్లు ) తరుచూ ప్రమాదాలు సంభవిస్తూ ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోతున్న విద్యుత్తు శాఖ అధికారులు తమ నిర్లక్ష్యం విడక పోగా నిదుర మత్తులో జోగుతున్నారని బాధిత కుటుంబాల సభ్యులు ఆవేశం వెళ్ళ గక్కుతున్నారు. గత సంవత్సరం ఆగస్టులో మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో ఒకే కుటుంబంలో అన్నదమ్ములు గంగన్న, రామచంద్ర ప్రమాద వశాత్తు విద్యుదాఘధంతో మరణించగా వారికి చెందిన రెండు ఎద్దులు మృత్యువాత పడ్డాయి. ఇలాంటి సంఘటనలు మండలంలోని పలు గ్రామాల్లో సంభవించిన విద్యుత్తు శాఖ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోగా శిథిలావస్తలో ఉన్న స్థంబాలు మార్పిడిచేసి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం, లూజ్ లైన్లు లాగి బిగించడం లాంటి చర్యలు చేపట్టకపోవడం ఆ శాఖ అధికారుల నిరంకుశత్వంకు ఇది తార్కాణం పడుతోందని బాధి గ్రామాల ప్రజలు వాపోతున్నారు. విద్యుత్తు శాఖాధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి సహాయక చర్యలు చేపట్టి ప్రజలు, మూగజీవాల ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకోవాలని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. సకాలంలో విద్యుత్తు శాఖాధికారులు స్పందించి సమస్య పరిష్కారంకు చర్యలు చేపట్టకపోతే ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి అధికారులకు ఆదేశాలు జారీచేసి పనులు పూర్తి చేయించాలని ప్రజలు తెలుపుతున్నారు. సమస్యను రాయదుర్గం విద్యుత్తు శాఖ ఏడిఈ దృష్టికి తీసుకెళ్ళేందుకు 'వార్త' చరవాణి ద్వార సంప్రదించగా ఆయన స్పందించలేదు.

## ఎంఎల్‌సి అభ్యర్థి వడ్డె వెంకటేష్‌ను గెలిపించండి

గోరంట్ల, మార్చి 5 ప్రభాతవార్త


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఇండిపెండెంట్ అభ్యర్థి వడ్డె వెంకటేష్‌ను గెలిపించాలని ఎంఎల్‌సి అభ్యర్థి వడ్డె వెంకటేష్ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ఆదివారం గోరంట్లకు విచ్చేసిన ఆయన స్థానిక మాధవరాయగుడి ఆవరణలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలోని పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును వేసి గేయించి గెలిపించాలని కోరారు. అదేవిధంగా వడ్డె సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ కుళ్లాయప్ప మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇంత వరకు వడ్డె కులస్తులు చట్టసభల్లో అడుగుపెట్టలేదన్నారు. కనీసం ఎంఎల్‌సి ఎన్నికల్లో అయినా తమ వడ్డె కులస్తుడు అయిన వెంకటేష్‌ను రాయలసీమ జిల్లాల్లోని పట్టభద్రులు అందరూ కలిసి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## దండోరా నారాయణ కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 5 ప్రభాతవార్త

గత కొంతకాలంగా అనారోగ్యంబారినపడి మృతి చెందిన గోరంట్ల దండోరా నారాయణ కుటుంబానికి ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్ నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందచేశారు. ముందుగా వారు నారాయణ కుటుంబసభ్యులను పరామర్శించి నారాయణ పెద్దకర్మకు అవసరాల నిమిత్తం తమవంతుగా 10 వేల రూపాయలను అందచేశారు. దండోరా నారాయణ కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి, ఎంఇఎఫ్ సాకేత్, మధుసూదన్, బాబు, రమణ, నరసింహులు, ఓబులేసు, నాగేష్, శ్రీనివాసులు, చర్మల రామాంజినేయులు, పుట్టగుండ్లపల్లి రామకృష్ణ, మలసముద్రం మునీంద్ర, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

### పెరుగుతున్న సిలిండర్ ధరలు..
## ఆందోళన చెందుతున్న సామాన్యులు

బొమ్మనహాళ్, మార్చి 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్యాస్ వినియోగదారులు పెరుగుతున్న గ్యాస్ ధరలను చూసి ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో సుమారు 20వేల సిలిండర్లు గృహాలకు వినియోగిసుత్న్నారని వీరంతా చిన్న, మద్యతరగతి వర్గాలకు చెందిన వారు. గతంలో 2013 సంవత్సరంలో కేంద్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఒక సిలిండర్ ధర రూ.400 ఉంటే అందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 150 రూపాయలు సబ్సిడి ఇచ్చిందని అలాంటిది 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాల్లో 750 రూపాయలు ఒక సిలిండర్‌పై ధర పెంచి ప్రజలకు మోయలేని భారాన్ని నెత్తిన పెట్టి సబ్సిడి సైతం పూర్తిగా తొలగించిందని సామాన్యుల పాలిట శాపంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్‌తోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి బడుగు బలహీన వర్గాలకు జీవితంపై విరక్తి పుట్టేలా ప్రేరేపించిందని మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఒక్కసారిగా 50 రూపాయలు పెంచి సామాన్యులకు అందని ద్రాక్షలా మిగిల్చే కుబేరులకు కొమ్ముకాస్తూ సామాన్యులకు రైతు వర్గాలకు తీరని అన్యాయం చేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కమర్షియల్ సిలెండర్ ధర రూ.350 రూపాయలు పెంచి హోటళ్లలో ధరలు పెరిగే అవకాశం ఉన్నాయని చిరు వ్యాపారులు అంటున్నారు. భాయో బహనో అని మాయమాటలు చెప్పి మహిళల గుండెల్లో మంట కురిపించిన బిజెపి ప్రభుత్వంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ


ద్విచక్ర వాహన ప్రమాద దృశ్యం, ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనాలు

బొమ్మనహాళ్, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సమీపంలో ప్రధాన రహదారిపై ఆదివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని నాలుగు సంవత్సరాల బాలికతోపాటు ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గురైన వారిని 108 సహాయంతో బళ్లారికి తరలించినట్లు సమాచారం. ఒక వాహనం బళ్లారి నుంచి కణేకల్లు వస్తుండగా.. మరో వాహనం కణేకల్లు నుంచి బళ్లారికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. నాలుగు సంవత్సరాల బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగుళూరుకు తరలించినట్లు సమాచారం. తరచూ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నా వాహనాల వేగం నియంత్రణలతోపాటు ట్రాఫిక్ సడలింపులు పట్టించుకునే నాథుడే లేక సమస్య తీవ్ర మవుతోందని, వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా హాజరత్ సయ్యద్ మస్తాన్ ఉరుసు ఉత్సవం


ఉరుసు మహోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ, మార్చి 5 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని భూతప్ప కనుమలు వెలసిన గంధం దర్గాలో నసరుద్దీన్ కుమారుడు సేపుల్ల ఆధ్వర్యంలో పెనుకొండ పక్కీర్లచే ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక అలంకరణలతో పూజలు, ఖావలి, ఉరుసు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ, మహ్మదీయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించండి

- బి.కె పార్థసారథి సతీమణి బి.కె కమలమ్మ టిడిపి శ్రేణులు

రొద్దం, మార్చి 5ప్రభాతవార్త


ప్రచారం నిర్వహిస్తున్న బి.కె సతీమణి బి.కె కమలమ్మ

తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలిపించాలన్న లక్ష్యంతో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థ సారథి ఆదేశాల మేరకు సతీమణి బి.కె కమలమ్మ, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షులు చిన న్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు టైలర్ ఆంజినేయులు, తెలుగు మహిళా నియోకవర్గ ఉపాధ్యక్షురాలు లీలమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ నాగేంద్ర, సర్పంచ్ మంజు, సూరి, నగేష్, మాజీ డీలర్ వెంకటేష్, ఉగ్రప్ప, నగేష్ టిడిపి పార్టీ శ్రేణులు పట్టభద్రులైన ఓటర్లతో కలిసి విస్తృత రొద్దం మండలంలో ప్రచారం నిర్వహించారు.

## కుటుంబాలను పరామర్శించిన బి.కె కమలమ్మ

రొద్దం, మార్చి 5 ప్రభాతవార్త


పరామర్శిస్తున్న బి.కె కమలమ్మ టిడిపి శ్రేణులు

రొద్దం మండలం తురకలా పట్నం కు చెందిన టిడిపి కార్య కర్తల లక్ష్మీ కాంతంనాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. అదే విధంగా మండల వ్యాప్తంగా అనారోగ్యాలకు గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వారిని.. ప్రమాదాలకు గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బాధితుల ఇళ్లకు బి.కె పార్థసారథి సతీమణి బికె. కమలమ్మ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోకవర్గ టిడిపి ఇంచార్జ్ చినప్పయ్య, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, పెనుకొండ నియోకవర్గ మహిళా అధ్యక్షురాలు లలితమ్మ, మండల కన్వీనర్ నరహరి, రాష్ట్ర కార్యదర్శి పవన్, నాగేంద్ర, ఐటిడిపి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరవాణి ద్వారా బిజేపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

మడకశిర మార్చి 05 ప్రభాతవార్త


ఫోన్లో మాట్లాడుతున్న చంద్రశేఖర్

బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం చరవాణి ద్వారా బిజెపి నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. చరవాణి ద్వారా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. మడకశిర పట్టణంలోని 200 మంది గ్రాడ్యుయేటు ఓటర్లను చరవాణి ద్వారా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, పట్టణ కోశాధికారి కెఆర్వీ గుప్తా, ప్రభు, రాము,నారాయణ, మెళవాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

అమరాపురం, మార్చి 5 ప్రభాతవార్త


వివాహా వేడుకల్లు పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

మండలంలోని జరిగిన పలు వివాహా వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యఓఉలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదివారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అమరాపురం పట్టణంలోని వీర సేవ కళ్యాణమండపంలో జరిగిన వివాహావేడుకలతోపాటు నిద్రగట్ట గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వదూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నందు మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, రామిరెడ్డి, దాదాఫీర్, ధనంజయ్య, మండల కన్వీనర్ గణష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్. జయకుమార్, వాల్మీకి సాదికార సమితి అధ్యక్షులు మంజునాథ్, టిఎన్ఎస్ఎఫ్ కార ్యదర్శి నవీన్, పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరిబసవేశ్వరస్వామి ఫలాహర పూజ

అమరాపురం, మార్చి 5 ప్రభాతావర్త


శ్రీ కరిబసవేశ్వర స్వామి

మండల కేంద్రంలోని శ్రీ కరిబసవేశ్వరదేవాలయం నందు సోమవారం కరిబసవేశ్వరస్వామికి విశేష పూజలు, ఫలార రాశి, దేవి పురాణం పఠన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు నాగేంద్రప్ప, పావగడ హరీష్ లు తెలిపారు. 7వ తేదీ మంగళవారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి మహారుద్రాభిషేకం, గద్దిగ పూజ విచ్చేసి భక్తులకు ప్రసాద వినియోగ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ సేవా కర్తలు మారుతి, ప్రశాంత్, ఈరలింగ, అభి, భీరలింగ, అజ్జయ్య, శివకుమార్, దేవేంద్ర, నాగేంద్ర, చిత్తయ్య, రాజేష్, తిప్పేస్వామి, రాజు, లింగన్న, కోనకుర్కి ఈరన్న తదితరులచేత సేవా కార్యక్రమాలు నిర్వహించబడునని.. అదే విధంగా తిప్పేస్వామి, మంజునాథ్, రిటైర్డ్ టీచర్ వెంకటరమణప్పల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించబడునని వారు తెలిపారు.

## 7 నుంచి స్వారమ్మ దేవి జాతర ఉత్సవాలు


అమ్మవారి మూలవిగ్రహం

అమరాపురం, మార్చి 5 ప్రభాతవార్త

మండల సరిహద్దునున్న కరేక్యాతనహళ్లి, మద్దే గ్రామాల్లో వచ్చిన శ్రీ స్వారమ్మదేవి, శ్రీ శంకర లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి. 7వ తేదీ నుంచి ఆలయ శుద్ధి కరణ, అగ్ని గుండం. 9న మొదటి సిడి. 10న రెండవ సిడి. 11వ మూడవ సిడి, 12న రథోత్సవం 13న చోళో పయణం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.

## సిబ్బంది కొరతతో ప్రారంభం కాని 24 గంటల సేవలు

అగళి, మార్చి 5 ప్రభాతవార్త

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రౌండ్ క్లాక్ అంటే 24 గంటలూ రోగులకు వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని డాక్టర్ శివానంద మండల సర్వ సభ్య సమావేశంలో డాక్టర్ గాయత్రి తెలియజేశారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని చేస్తుంది. మారుమూల ప్రాంతమైన సరిహద్దు మండలంలో 24 గంటల వైద్య సేవలు రోగులకు అందించాలని ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు ఒత్తిడి చేయడంతో 24 గంటల సేవలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది కానీ సిబ్బంది కొరత కారణంగాబా సేవలను ప్రస్తుతం ప్రారంభించలేదని డాక్టర్ అంటున్నారు. సిబ్బంది కొరత తీరిన వెంటనే 24 గంటల సేవలను రోగులకు అందిస్తామని తెలిపారు. కావున సంబంధిత వైద్య శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని 24 గంటల వైద్య సేవలకు గాను సిబ్బంది కొరతను సత్వరమే తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి


ఓటును అభ్యర్థిస్తున్న టీడీపీ నేతలు

రామగిరి, మార్చి 5 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం రామగిరి గ్రామంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటు రామ్‌గోపాల్‌రెడ్డికి వేసి గెలిపించాలని జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రగయ్య, రామగిరి టిడిపి నాయకులు నగేష్ చౌదరి, గుర్రం శ్రీనివాసులు అక్కులప్ప, సురేష్, వై.నాగరాజు, మనోహర్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది

- మాజీ న్యాయమూర్తి రామకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రామగిరి, మార్చి 5 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని దళితులందరూ నా బంధువులంటూ ఎన్నికలలో మాట్లాడిన సీఎం ప్రస్తుతం వారికే తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ న్యాయమూర్తి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని పేరూరు గ్రామంలో అంబేద్కర్ పూలే లేబర్ రైట్స్ ఫోరం ఆహ్వానం మేరకు ఆయన పేరూరు గ్రామానికి విచ్చేసి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు బడ్జెట్‌లో చెప్పేదొకటి చేసేదొకటని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎంతో మంది పనిలేక నిరాశ్రయులయ్యారన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి దానిపై పన్నులు వేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. మైనార్టీలపై చిన్న చూపు చూస్తూ వారి పట్ల కూడా చిన్న చూపు చూస్తోందన్నారు. మండల కమిషన్ సిఫార్సుల ప్రకారం బిసి జనాభా లెక్కలు తీసి వాటి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఏర్పడని అంబేద్కర్ కూలీ లేబర్ రైట్స్ ఫక్షరం కార్మికులకు అండగా ఉంటుందని వారిలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు గంగాధర్, దండోరా శ్రీరాములు, మద్దెల చెరువు శివలింగ, నాగరాజు, పీఆర్.కొట్టాల పోతన్న, కొత్తపల్లి చంద్రశేఖర్; మాదన్న, హినయతుల్లా, వడ్డిసుబ్బు, వడ్డి అంజి, బెస్త మల్లికార్జున పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడతున్న రైతు వద్దకే వెళ్లి ఈకేవైసీ

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


సరోజమ్మ నుండి ఈకేవైసీ చేస్తున్న వీఏఓ షఫీ

అనారోగ్యంతో బాధ పడుతూ స్వగ్రామానికి రాలేని పరిస్థితుల్లోవున్న అనంతపురంలోనే ఉండి పోయిన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన వృద్ధ మహిళా రైతు మేటి సరోజమ్మ వద్దకే వెళ్లిన బూదగవి రైతు భరోసా కేంద్రం వీఏఓ షఫీ పంట నమోదు ఈకేవైసీ పూర్తీ చేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తూ అందరి మన్ననలు అందుకున్నారు. రబీ పంటల ఈకేవైసీ నమోదు గడువు 4వ తేదీతో ముగుస్తుండటంతో శనివారం జిల్లా కేంద్రానికి వెళ్లిన ఆయన ఈకేవైసీ పూర్తీ చేశారు. ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతూ ఈకేవైసీ పూర్తీ కాకపోవడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందక ఏఒక్క రైతు నష్టపోకూడదన్న ఏడీఏ పద్మజ, మండల వ్యవసాయాధికారి శశికళ ఆదేశాలను అనుగుణంగా ఈకేవైసీను పకడ్బందీగా పూర్తీ చేయడం జరుగుతోందన్నారు.

## రూరల్ క్షేత్రం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే నాగేంద్ర



బళ్లారి, మార్చి05, ప్రభాతవార్త

బళ్లారి రూరల్ క్షేత్రంలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది సార్వజనికులు రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర గృహ కార్యాలయం వద్దకు చేరుకుని సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు అందజేశారు. తమ గ్రామాలకు సంబంధించి సమస్యలు వివరించగా, సంబంధితశాఖల అధికారులను పిలిపించిన ఎమ్మెల్యే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే రూరల్ క్షేత్రంలోని అన్ని గ్రామాల్లో పర్యటనకు వస్తానని, అక్కడికక్కడే సమస్యలు చక్కదిద్దే ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే నాగేంద్ర వారికి హామీ ఇచ్చారు. రూరల్ క్షేత్రంలోని మోకా, ఎర్రగుడి, జాలిమంచి, వణెనూరు, పీడీహళ్లి, రూపనగుడి, శిడిగినమొళ, కారేకల్ తదితర గ్రామాల నుంచి వచ్చిన గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే ఆలకించారు.

## జిల్లా ఆర్ట్స్,వర్క్స్,పిఇటి జిల్లా కార్యవర్గం ఎంపిక


ఏర్పాటైన నూతన కార్యవర్గం

కొత్తచెరువు, మార్చి 05, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఆర్ట్, వర్క్స్, పిఇటి నూతన అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేసినట్లు కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. జిల్లాలో పిఇటిల సమస్యల పరిష్కారం కొరకు బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసుకున్న సమావేశంలో జిల్లా ఆర్ట్స్, వర్క్స్, పిఇటిల నూతన కార్యవర్గం అధ్యక్షునిగా ఎన్.చంద్రమోహన్ చౌదరి, జనరల్ సెక్రెటరీగా సాంబశివ, కోశాధికారిగా అలీజాన్, సహాయ కార్యదర్శిగా నాజ్‌నీన్ బేగం, పద్మకుమారి, భావన్నను, సాధారణ కమిటీ సభ్యులుగా మరో కొందరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎంపికైన చంద్రమోహన్ చౌదరి మాట్లాడుతూ, 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో దినసరి కార్మికులుగా తమను గుర్తించిందని కనీస వేతనం కూడా ఇవ్వకుండా, జీతం పెంచకుండా 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల దినసరి కార్మికులుగా తమను గుర్తించిందని, కనీస వేతనం కూడా ఇవ్వకుండా జీతం పెంచకుండా అదే జీతంలో వెల్లదీస్తున్నామని, గత ప్రభుత్వం, ప్రస్తుతం ప్రభుత్వం కూడా తమకు న్యాయం చేయలేదన్నారు. ఎన్నిమార్లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి ప్రయోజనం లేదని, ఆయన తెలిపారు. అందుకోసం భవిష్యత్తులో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు, తమ హక్కు సాధనకై నూతన జిల్లా కార్యవర్గం ఎంపిక చేసుకున్నట్లు తెలియజేశారు.

## నేటి నుండి కాలకోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బత్తలపల్లి, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమవుతా యని ఆలయ ధర్మకర్త ముష్టూరు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెడ్డివారి బోణాలతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతాయన్నారు. ముష్టూరు గ్రామానికి చెందిన రెడ్లు క్షేత్రానికి చేరుకుని స్వామికి తొలిపూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వేదపండితులు తొలిపూజలో పాల్గొంటారని, మిగిలిన రోజులలో తలార్లు(బోయ)పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భటక్తులు పై ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

## నిరాధార కేసులతో విసిగిస్తున్నారు

- జిల్లా ఎస్పీకి కాంగ్రెస్ నాయకుల వినతి


జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నగర మేయర్ రాజేశ్వరి, కాంగ్రెస్ కార్పొరేటర్‌లు, నాయకులు

బళ్లారి, మార్చి05, ప్రభాతవార్త

కాంగ్రెస్‌కు చెందిన మహానగరపాలికె కార్పొరేటర్‌లపై, కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనవసరంగా బీజేపీకి చెందిన కొందరు వ్యక్తులు స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో, రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో కేసులు నమోదు చేస్తున్నారని, నిరాధార ఎఫ్ఐఆర్‌లు చేస్తున్నారని, దీనిపై పరిశీలన జరిపి చర్య తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందం జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకుల్లో మేయర్ ఎం.రాజేశ్వరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.ఎస్.మహ్మద్‌రఫిక్, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ప్రచార సమితికి చెందిన అల్లం ప్రశాంత్, వెంకటేష్‌హెగడే, పాలికెస్థాయి సమితి అధ్యక్షుడు గాదెప్ప, కార్పొరేటర్‌లు పేరం వివేక్(విక్కి), ఎం.ప్రభంజన్‌కుమార్, నాయకులు పి.జగన్, శివరాజ్‌హెగడే, హొన్నప్ప, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు నగరంలో అనవసరంగా పాలకపక్షానికి చెందిన బీజేపీ వారు తమ కార్యకర్తలు, నాయకులపై నిరాధార ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, దీనిపై పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరించిన జిల్లా ఎస్పీ దీనిపై పోలీసు అధికారులతో కూడిన కమిటీని వేయించి దర్యాప్తు చేయిస్తామని చెప్పారు.

## కంటి ఆపరేషన్ల కోసం 10 మంది ఎంపిక

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త

పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 10 మందిని ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేసి ఆసుపత్రికి తరలించడం జరిగిందని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల కోసం కర్నూల్‌కు చెందిన సుశీల నే త్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీచే ఉచిత కంటి వైద్య శిబిరం జరిగిందన్నారు. ఇందులో వైద్యులు డాక్టర్ సుధాకర్‌రావు బృందం శుక్లం ఆపరేషన్లకై 10 మందిని ఎంపిక చేశారన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

బ్రహ్మసముద్రం మార్చి 05 ప్రభాతవార్త,

2002 తిమ్మాపుర ం పదవతరగతి పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం సరదాగా పలువు సరదాగా కలిసి గెట్‌టూ గెదర్ ఏప్రిల్ నెలలో కలయిక కోసం సన్నాహాలకోసం కలిసిన పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాల విద్యార్థులు ఎవరు ఎక్కడవున్నా కలయికకు హాజరుకావాలని పత్రికా ముకంగా తెలిపి అప్యాయంగా ఒకరినోకరు పలకరించుకొన్నారు.




## అనంతలోకాలకు చదువులతల్లి ముద్దుబిడ్డ దస్తగిరి

-ఆఖరిచూపుకు హాజరైన ప్రముఖులు -దేశవిదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ శిష్యులెందరో

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 05, ప్రభాతవార్త ప్రతినిధి

చదువుల తల్లి ముద్దుబిడ్డగా, ఎంతో మంది శిష్యులను ఉన్నత స్థాయికి చేర్చిన విద్యాధికుడిగా పేరొందిన మోపురి దస్తగిరి (90) అనంతలోకాలకు చేరుకున్నారు. ఉత్తమ విద్యావంతుడిగా, మనావతా మూర్తి, ప్రేమ, వాత్సల్యాలకు మారుపేరుగా నిలిచిన ఆయన దస్తగిరి సార్‌గా... అందరికి సుపరిచితుడు. ఒకప్పుడు ఈయన శిష్యుగా ఉన్న వందలాది మంది నేడు దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారంటే ఆయన ఆ విద్యార్థులకు అందించిన సేవలు ఎలాంటివో అర్థమౌతుంది. ఈయన పెద్దకుమారుడు మునీర్ కన్నా గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌గా పని చేస్తుండగా కుమార్తె మధు అమెరికాలో స్థిరపడ్డారు. మరో కుమారుడు సాహిర్ అమెరికాలో ఇంజనీర్‌గా పని చేస్తూ ఇక్కడే స్థిరపడగా, ఇంకో కుమారుడు ఉమర్ కర్నూలు ప్రభుత్వ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఆయన 30 సంవత్సరాల పాటు గణితం, ఆంగ్లం బోధిస్తూ కొత్తచెరువు, బండ్లపల్లి, మేడాపురం తదితర ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేశారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వతహాగా 1983లో "హిమగిరి" అనే విద్యాసంస్థను స్థాపించారు.


మోపూరి దస్తగిరి

అనంతరం అక్కడి నుండి బ్రాహ్మణపల్లిలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 1990లో బాబా లెర్నింగ్ సెంటర్ అనే రెషిడెన్షియల్ విద్యాసంస్థను స్థాపించి ఎంతో మందికి విద్యాబోధన చేశారు. ఆయన దగ్గర చదువుకున్న వారు ప్రస్తుతం ఉపాధ్యాయులుగా, కళాశాలల అధ్యాపకులుగా, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఆర్ఎస్ లాంటి ఉన్నత స్థాయిలలలో స్థిరపడడం విశేషం. అంతకంటే ముఖ్యంగా ఉన్నత విలువలు కలిగిన వారిగా ఆయన తన శిష్యులను పుస్తక జ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక, యోగా విద్యను తనే స్వయంగా శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దడం ఓ ప్రత్యేకత. ఈయన దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం మన్ననలు పొందడమేకాక విహెచ్‌పి అధినేత అశోక్‌సింఘాల్‌చే సన్మానించబడ్డారు. ఇలాంటి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈయన అంత్యక్రియల్లో ఉన్నత స్థాయిలో ఉన్నటు వంటి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి డాక్టర్ హరికృష్ణ, ప్రముఖ శాస్త్రవేత్త అమెరికా చెన్నారెడ్డి, అమెరికా రామచంద్రారెడ్డి, తెంగాణ రాష్ట్రంలో ఉన్నస్థాయి అధికారిణి సువర్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# పుష్పగిరి మన్యంలోని గుడిసెలు తొలగింపు




: దేవాదాయ శాఖ, రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నాయకులు



పుష్పగిరి మన్యం పొలం

గార్లదిన్నె, మార్చి 5 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు అగ్రహార పొలంలోని సర్వే నెంబర్ 259లో 7.71 సెంటు ఎకరాలు గల భూమిలో హైవే రోడ్డు నిర్మాణం కొరకు 81 సెంటు భూమి పోగా మిగిలిన 6.90 సెంటు భూమిని పుష్పగిరి మాన్యానికి ఈ భూమి ఎలా వచ్చిదన్నటువంటి ఆధారాలు లేకుండా దేవాదా య శాఖ అధికారులు మాత్రం పోలీస్ బలగాలతో పేద ప్రజల గుడిసెలను తొలగించడం దారుణమని సిపిఎం పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గుడిసెలు శనివారం నిర్మించుకోగా ఆదివారం తెల్లవారు జామున అధికారులు మొత్తం రెవెనూ , పోలీసు బలగాలతో గుడిసెలను పూర్తిగా తొలగించగా సిపి ఎం పార్టీ వారు పుష్పగిరి మాన్యానికి ఈ పొలం ఎలా వచ్చిందో మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే చూపించాలని అధికారులతో మాట్లాడారు. అయితే దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజి నేయులు దేవాదా య శాఖ ఏఓ రామాంజినేయులు వెంకటేశ్వర్లు, బాబు, రమేష్‌బాబులు పది రోజులు గడువు ఇస్తే అన్ని ఆధారాలతో రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరుగు తుం దని అంతవరకు పుష్పగిరి మండలంలో ఎలాంటి గుడిసెలు నిర్మాణం చేపట్ట రాదని వారు తెలియజేశారు. అయితే సిపిఎం పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు మాట్లా డుతూ.. పేదవారు గుడిసెలు వేసుకుంటుంటే తొలగించడం చాలా బాధాక రమని భూస్వాములు మాత్రం ప్రభుత్వ భూములను కబ్జాలు చేసుకుంటున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అంతర్యం ఏమిటని అఆంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటి, పేద ప్రజలు గుడిసెలు మాత్రం అధికారులు హడావుడిన చేరుకుని తొలగించడం ఏమిటని వారు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

అయితే అక్కడే ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు రెవెన్యూ రికార్డులు ప్రకారం డైక్లాట్‌లో పుష్పగిరి మాన్యంగా ఈ భూమిని చూపించడం జరుగుతుందని అందులో భాగంగానే రెవెన్యూ డివిజనల్ అధికారులు ఆదేశాల మేరకే పుష్పగిరి మాన్యంలో ఉన్నటువంటి గుడిసెలను పోలీస్ ప్రొటెక్షన్‌తో తొలగించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అసర్ భాష ఆధ్వర్యంలో గార్లదిన్నె ఎస్ఐ సాగర్, సర్కిల్ పరిధిలో ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొని పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అండ కొండ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుంచి శ్రీనివాసులుకు సభ్యత్వం తొలగించబడింది

### - బిజెపి మండల కన్వీనర్ గుడిసె ఆదినారాయణ

తలుపుల, మార్చి05, ప్రభాతవార్తః

మండల కేంద్రానికి చెందిన నాయకుడు శ్రీనివాసులుకు బిజెపిపార్టీ నుంచి సభ్యత్వం తొలగించబడిందని బిజెపి మండల కన్వీనర్ గుడిసె ఆదినారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో జరిగే పార్టీ కార్యక్రమాలకు పాల్గొనకుండా, బిజెపి పార్టీ అని చెప్పుకుంటూ, మండల కన్వీనర్ మీదే అసభ్య పదజాలంతో దూషించడం, పార్టీ అభివృద్ధికి సహకరించకపోవడం వంటి విషయాలను జిల్లా నాయకుల దృష్టికి తీసువెళ్ళగా పార్టీ నుంచి తొలగించాలని ఆదేశాలిచ్చినట్లు మండల కన్వీనర్ తెలిపారు. ఇకమీదట శ్రీనివాసులుకు పార్టీకి ఎలాంటి సంభందం లేదన్నారు.

## కొక్కంటి క్రాస్‌లో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

తనకల్లు, మార్చి 5, ప్రభాతవార్త:

కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొక్కంటి క్రాస్ నందు మండల కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాదాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన పెందుర్తి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బండారు మనోహర్‌నాయుడు, మండల కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.జి మల్లికార్జున, ( బహ్మానం దరెడ్డి, అరిటికాయల రవి, మండీ మహబూబ్ బాషా, రమణయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటరమణప్ప, దస్తగిరి, చిన్నకోట్ల బాలకృష్ణ, ప్రసాద్‌రెడ్డి, ఈతోడు మరళి, రమణయ్య, లక్ష్మీదేవి, లక్ష్మన్న, శివ, ఓబులేసు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్బాయి కనపడుటలేదు



ద్వారకానాథ్ ఫైల్‌ఫోటో

తనకల్లు, మార్చి 5, ప్రభాతవార్త:

మండల పరిదిలోని గణాధివారిపల్లికి చెందిన ద్వారకానాథ్ (16) ఈ నెల 1 తేది నుండి కనిపిం చలేదని అబ్బాయి తల్లి రమణమ్మ పోలీసులకు ఫిర్యా దు చేయడం జరిగింది. ఈ అబ్బాయికి మాటలు రావని, ఆచూకి తెలిసినవారు 7674020258, 9515092841, 9963954824 నెంబర్‌లకు సమాచారం తెలియజేయాల్సిందిగా ఎస్సై రాం భూపాల్ తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం, మార్చి 5 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలతో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు భద్రతా నియమాల అమలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మద్యం, గంజాయి, నిషేధిత గుట్కా వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 81 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత





అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాలు, 81 క్వింటాళ్ల బియ్యం

ఆత్మకూరు, మార్చి 5 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం నుంచి కర్నాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మండలంలోని వడ్డిపల్లి, ముట్టాల రహదారి వద్ద ఆదివారం పట్టుకున్నారు. అనంతపురం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా జిల్లాలో పీడిఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడ్డ దాఖలాలు ఉండటంతో విజిలెన్స్ ఇన్‌ఛార్జ్ ఎస్.పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పీడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు నిఘా పెట్టారు. ఇందులో భాగంగా అదికారులకు రేషన్ బియ్యం అక్రమ రవాణా తరలింపుపై పక్కా సమాచారం తెలియడంతో అనంతపురం డిఎస్‌పి వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో ?సిఐ రామారావు, డిసిటిం విజయలక్ష్మి సిబ్బంది ఆదివారం కళ్యాణదుర్గం అనంతపురం ప్రధాన రహదారి వడ్డిపల్లి గ్రామం వద్ద, ఆత్మకూరు సమీపాన ముట్టాల రహదారి వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఎపి39-యుఎల్-4001 వాహనంలో తరలిస్తున్న 48 క్వింటాలు రేషన్ బియ్యంను, ఎపి04-టిడబ్ల్యూ-7266 నెంబర్ గల వాహనంలో 33 క్వింటాలు బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది. అక్రమంగా రేషన్ బియ్యంను తరలిసున్న రెడ్డిపల్లి సోమశేఖర్, కూడేరు మండలం మామిడాకులపల్లికి చెందిన అక్కులప్ప, హరికృష్ణ, ఆత్మకూరు మండలంకు చెందిన గుంటూరు సుధాకర్‌లుగా గుర్తిం చడమైన దన్నారు. వారు గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యంను కొనగోలు చేసి కర్నాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో గుర్తించమన్నారు. వీరిపై చట్టప్రకారం నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ వాహనాలును ఆత్మకూరు పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఎస్‌డిటి అన్సర్ అలం, పోలీసులు పాల్గొన్నారు.

## నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషమంగా జీవించాలి

### - రుద్రంపేట గ్రామ ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి



వధువరులతో ఉప సర్పంచ్ నరేం ద్రరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు

అనంతపురం రూరల్, మార్చి 05 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మం డలం పరిధీలోని రుద్రంపేట పంచాయితీలోని గ్రామ సచివాల యంలో విధులు నిర్వహించే కుళ్లాయిఫిరా చెల్లెలు వివాహానికి రుద్రంపేట గ్రామ ఉప సర్పంచ్ నరేంద్రరెడ్డి, వార్డుసభ్యులు రోషన్ జామీర్, రహం తూల్లా, నాగర్జు న, హనుమంతరెడ్డి, సుభద్ర, సరస్వతి, సచివా లయ ఉద్యోగులు, పంచాయితీ కార్మికులు, వలంటర్లీ , కార్యకర్తలు హజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.

## నియోజకవర్గంస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు

యాడికి, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవసా ్వమి బ్రహో ్మత్సవాల్లో భాగంగా ఆదివారం తాడిపత్రి నియోజకవర్గం స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వ హించారు. 13, 15 సంవత్సరాలలోపు బాల, బాలికలకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించి అందులో అత్యుత్తమ క్రీడా ప్రదర్శన చూపిన వారికి ప్రోత్సా హక బహుమతులు అందచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర ్నమెంట్ యాడికి స్కై స్పోర్ట్స్ అకాడమీ నందు నిర్వహించినట్లు తెలిపారు. 15 సంవత్స రాలలోపు బాలుర విభాగంలో గణేష్, అజయ్ ప్రథమ బహుమతి సాధించగా, కిడ్స్ అకాడమీ తాడిపత్రి, సుజిత్ మున్నా ద్వితీయ బహుమతి స్కై స్పోర్ట్స్ యాడికి, బాలికల విభాగంలో ముష్కన్, శ్రీరెడ్డి ప్రథమ బహుమతి, రవి స్పోర్ట్స్ తాడిపత్రి, అక్షయ, ఇంద్రాణి కిడ్స్ అకాడమీ తాడిపత్రి ద్వితీయ బహుమతి, 13 సంవత్సరాలలోపు అజయ్ శ్రేయస్ కిడ్స్ అకాడమీ తాడిపత్రి ప్రథమ బహుమతి, రుతిక్, అరుణ్ ద్వితీయ బహుమతి అకాడమీ తాడిపత్రి ఈ టోర్నమెంట్‌లో విశేష ప్రతిభ ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులను నిర్వాహకులు అం దచేశారు. ఈ కార్యక్ర మంలో అనంత బ్యాడ్మిం టన్ సభ్యుడు కోచ్ డి.నాగేంద్ర యాడికి సీనియర్ ఆటగాళ్లు టివి ప్రసాద్ హరి రంగ శశి, ఇతర క్రీడా కారులు పాల్గొని టోర్నమెం ట్‌లో పాల్గొన్న క్రీడా కారులను ప్రోత్సహించారు.

## అంతర్జాతీయ అబాకస్ విజేతలకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న సీఐ చిన్న పెద్దయ్య

తాడిపత్రి, మార్చి 5, ప్రభాతవార్తః ఈసీఎమ్ఏఎస్ కమిటీ ఆధ్వర్యంలో గత నెలలో చెన్నైలో నిర్వహించిన అంతర్జాతీ య అబాకస్ పోటీల్లో విశేష ప్రతి భ చాటిన తాడిపత్రి విద్యార్థు ల కు ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. తాడిపత్రిలోని వివిధ పాఠశాలలకు చెందిన వి ద్యార్థులను ఒకచోట చేర్చి అబా కస్‌లో తర్ఫీదునిస్తున్న అబాకస్ పాఠశాల నిర్వహకులు ప్రణవ్‌పై ఆహ్వానితులు ప్రశంసలు కురిపించారు. ఈ పోటీల్లో తాడిపత్రి నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది ఛాం పియన్‌లుగా, 17 మంది విన్నర్స్-1 గా, ఛాంపియన్‌గా-2 గా నలుగురు ఎంపికయినట్లు ప్రణవ్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 13 వేల మంది విద్యార్థులు ఈ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న ట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన రూరల్ సీఐ చిన్నపెద్ద య్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శివప్రసాద్‌రాజులు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో గణితంలో వేగవంతం, ఖచ్చితత్వంలో పట్టు సాధించ డానికి అబాకస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం - మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

### - శింగనమల టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణి



ప్రచారంలో పాల్గొన్న చింతమనేని ప్రభాకర్, బండారు శ్రావణి

యల్లనూరు, మార్చి 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడితప్పిందని ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చిం తమనేని ప్రభాకర్, శింగన మల టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణి పేర్కొ న్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు పర్యటించి టిడి పి ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో పారద ర్శకత పూర్తిగా లోపిం చిందన్నారు. కేవలం సహజ వనరులు, ప్రజల సొమ్మును దోచుకుతి నడానికి వైసిపి నాయకులు అధికారంలోకి వచ్చినట్లు వుందన్నారు. జగన్ దుష్టపాల నపై మేధావులు సంధించే తొలి అస్త్రం ఎంఎల్‌సి ఒక్కటే అన్నారు. అంతేకాకుండా గాడితప్పిన వ్యవస్థను చక్కదిద్దే శక్తి ఒక్క చంద్రబాబుకే వుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొడ్లో రామాంజినేయులు, నరేంద్రనాయుడు, రామకృష్ణారెడ్డి, దొడ్లో హనుమయ, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని శనగల గూడూ రు గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వంశీధర్‌రెడ్డి అనే బాలునికి ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందచేశారు. గ్రామానికి చెందిన శివారెడ్డి, రామలక్ష్మిల కుమారు డైన వంశీధర్‌రెడ్డి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా అతనికి శ్రీబాబా అన్వరానం దంస్వాముల వారి 20వ ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకుని సేవా సంస్థ ఆధ్వర్యంలో 11,500 రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్ర మంలో సేవా సంస్థ అధ్యక్షులు దోగురు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి నారబోయిన శంకర్, కన్వీనర్ చెన్నకేశవులు, శ్రీరంగయ్య, వర్కింగ్ ప్రెసిడెం ట్ శ్రీనివాసులు, కో కన్వీనర్ ఎం.శ్రీరంగయ్య, సభ్యులు కుమారస్వామి, బిసి యాదవ్, పెద్దారెడ్డి, బాలుని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషంగా జీవించాలి

### - రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్



వధువరులతో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు.

అనంతపురం రూరల్, మార్చి 05ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మం డలం పరిధీలోని రుద్రంపేట పంచాయితీలోని గ్రామ సచివాల యంలో విధులు నిర్వహించే కుళ్లాయిఫిరా చెల్లెలు వివాహానికి రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, ఎంపిటిసి మహ బూ బ్‌బీ, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎస్ఎస్‌సాధిక్, లక్ష్మినారాయణ, వార్డు సభ్యులు నాగరాజు, సుధాకర్, సిరోమణీ, సుభద్ర, సరస్వతి, సచివాలయ ఉద్యో గులు, పంచాయితీ కార్మికులు, వటర్లీ, కార్యకర్తలు హజరై నూతన వదువరులు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.

## ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాలు

### - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



పెద్దమ్మతల్లికి పూజలు చేసిన దృశ్యం



బోనాలతో అమ్మ వారి దర్శనానికి వచ్చిన భక్తులు

యల్లనూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లికి కోన ఉత్సవం పురస్కరిం చుకుని ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకం గా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి పొట్టేళ్లను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైసీపీ అభ్యర్థికి పట్టం కట్టండి..!



ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

యాడికి, మార్చి 5, ప్రభాతవార్తః పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైసీపీ బలపరుస్తున్న అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి పట్టం కట్టాలని కోరుతూ స్థానిక వైసీపీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఆ పంచాయతీ సర్పంచి సంజీవరాయుడు, వైసీపీ సచివాలయ కన్వీనర్ల సమన్వయకర్త శివప్రసాద్, సీనియర్ కార్యకర్తలు ముత్యాలరెడ్డి, మల్లికార్జునలు ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## యాడికి కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ





క్రీడాకారులతో స్టార్ ఆసుపత్రి యామాన్యం

యాడికి, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కబడ్డీ క్రీడాకారులకు ఆదివారం స్టార్ ఆసుపత్రి యాజమాన్యం కబడ్డీ క్రీడా కిట్లు పంపిణీ చేశారు. కబడ్డీ క్రీడకు సంబంధించిన దాదాపు 18 వేల రూపాయల విలువ చేసే టీషర్ట్‌లు, బూట్లు, క్రీడా దుస్తులు ఇతర పరికరాలను పంపిణీ చేసినట్లు ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది.

## తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి టి.స్వప్న ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం





ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ దేవళ్ల మురళీ ఏరియా ఇన్‌చార్జ్ తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న ఆధ్వర్యంలో ఆదివారం ఆర్‌కె.నగర్‌లో పట్టభద్రులను ఓటు అభ్యర్థించి వారి అమూల్యమైన ఓటును ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ఐటిడిపి నగర ప్రధాన కార్యదర్శి మంజునాథ్, దస్తగిరి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై చర్యలు తీసుకోండి

## - జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 5 ప్రభాతవార్త
రోడ్డు భద్రతా నియమాలు పాటించని ఉల్లంఘనదారులపై పక్కాగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. గత నెలలో రహదారి భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లా వ్యాప్తంగా తీసుకున్నచర్యలను వివరించారు.. డ్రంక్ అండ్ డ్రైవ్ 1498, ట్రిపుల్ రైడింగ్ 4,887, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసిన వారిపై 17,831, సీటు బెల్టు ధరించని వారిపై 1623, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై 751, రికార్డులు లేని వాహనాలపై 12,977, రాంగ్ పార్కింగ్ 6321, సెల్ ఫోన్ డ్రైవింగ్ 930, ఓవర్‌స్పీడ్ 100, ఓవర్‌లోడ్ 158, ఇతర ఉల్లంఘనలు 5,279 మొత్తం కలిపి 53,780 కేసులు నమోదు చేసి ఫైన్లు విధించారు.

**రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి :** రోడ్డుభద్రతా నిబంధనలలో భాగంగా వాహన చోదకులు వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి, ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్, ఫోర్‌వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాల న్నారు. వీటితోపాటు పలు సూచ నలు తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే డయల్-100 లేదా జిల్లా పోలీ సు వాట్సాప్ నెంబర్ 998981 9191కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.


జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

# పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి - ప్రజా సంఘాల నాయకుల పిలుపు





ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అనంతపురం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త
అనంతపురం ఒకటవ నగర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పశ్చిమ రాయల సీమ పట్ట భద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని 25 దళాలుగా ఏర్పడి నగరంలో మధ్య తరగతి ప్రజలు ఉద్యోగస్తులు నివశిస్తున్న ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం జరి గింది. ఈ ప్రచారం సందర్భంగా 49వ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో పిడిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థి పోతుల నాగ రాజు, జిల్లా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాంభూ పాల్ పాల్గొని పట్ట భద్రులను తమకు ఓటు వేయాల్సిందిగా కోరారు. వారు మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితులలో పిడిఎఫ్ అభ్యర్థు లను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. వైఎస్ ఆర్‌సిపి ప్రభుత్వం ఉద్యోగస్తుల పట్ల, ప్రజల పట్ల ఎప్పుడు లేని విధంగా కఠినాతి కఠినంగా వ్యవహరి స్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను ఉద్యమాలను అణిచివే యడం దారుణంగా ఉందని అన్నారు. ఉద్యోగులు తమకు న్యాయం గా రావాల్సిన డిఏలు, పిఆర్సిలను అమలు చేయాలన్న వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవ హరిస్తుందని కావున ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే పిడిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించు కోవాలని కోరారు. ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఓటు మాత్రం పోతుల నాగరాజుకు, కత్తి నరసిం హారెడ్డిలకు వేయాలని రాం భూపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు నూర్ మహ్మద్, నగర నాయకులు రామిరెడ్డి, వెంకట నారాయణ, ప్రకాష్, ప్రసాదు, బాబు, రాజు, ఆవాజ్ నాయకులు, వలి, ముస్కిన్, మసూద్, ఇస్మాయిల్, ఫయాజ్ కెవిపిఎస్ నాయకులు వెంకటేష్, జీవ, రాజు, శివ రుద్ర, దేవ, డివైఎఫ్ఐ నాయకులు కుమారు, రాఘవ, హరి, షరీఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పరమే ష్, విజయ్, భగత్‌సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శివ, రామాంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పని ఒత్తిడి తగ్గించాలి - ఎపిటిఎఫ్ నేతలు డిమాండ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఉపాధ్యాయ భవన్ అనంతపురంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాద్, పూర్వ అధ్యక్షులు ఎన్.రఘు రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పాండురంగవరప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులపైకక్ష పూరిత వైఖరి అవలంభిస్తూ, ఉపాధ్యాయులను అనేక ఇబ్బం దులకు గురి చేస్తున్నదని, ఇవ్వవలసిన బకాయిలు ఇవ్వకపోగా నెలనెలా జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదని ఇది ఉపాధ్యాయ లోకాన్ని కలవరపరు స్తోందని తెలియజేశారు. ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై ఏపిటిఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు డేనియల్, దేశాయ్‌నా గరాజు, గాయత్రి, బొమ్మయ్య, సాకే భాస్కర్; ఓబులేసు, రాఘవేంద్రరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు శ్యామ్‌రవి సర్దార్ వలి, వెంకటరమణ, చెన్న కేశవులు, ఈరన్న, అంజ లీదేవి, ప్రేమవతి, రామకృష్ణ, పట్నం శ్రీనివాసులు, రామ్మోహన్, సూ ర్యనారాయణ, నాయకులు వన్నప్ప, శ్రీనివాసులు, కదిరప్ప, చిత్తయ్య, ఈశ్వ రయ్య, పూర్ణ, ఎల్లప్ప, లక్ష్మినారాయణ, దాదాఖలందర్, దుర్గాప్రసాద్, హనుమంతు, అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాండురంగవరప్రసాద్

# ఉద్యమ అభ్యర్థులనే ఎమ్మెల్సీలుగా ఎన్నుకోండి - ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త
ఈ నెల 13వ తేది జరగనున్న పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్దయర్శి హెచ్.తిమ్మన్న విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం అనంతపురంలో ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షులు జి.సూర్యుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న, పూర్వపు అధ్యక్షులు జోసెఫ్ సుధీర్‌బాబు, ఉపాధ్యాయ వాణి ప్రదాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, ధనుంజ య నాయుడు, సీనియర్ నాయకులు దొరబాబు, చంద్రశేఖర్, సత్యనారాయ ణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13వ తేది జరగనున్న మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, రెండు పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో, ఓటర్లందరూ ఆలోచన చేసి ఉపాధ్యాయ ఉద్యమ నేపథ్యం ఉన్న అభ్యర్థులని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా అన్ని మండల మున్సిపాలిటీ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న

## పదో తరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 5 ప్రభాతవార్త
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాంఘీక సంక్షేమ శాఖ అనంతపురం డివిజన్ పరిధిలోని ఎస్సి హాస్టల్‌లోని పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నగరంలోని ఎస్సి హాస్టల్ నెంబర్-4లో విద్యార్థులకు ప్రేరణ/క్రమశిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.విశ్వ మోహన్‌రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ దామోదర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధజంచాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ తరగతులు నిర్వహజంచామన్నారు. అందువల్ల ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షనతో చదువుకుని ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అలాగే ప్రభుత్వ టీచర్లు కూడా ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. అనంతరం టీచర్లను సన్మానించారు. విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్లు నాగార్జునరెడ్డి, సూరాంజినేయులు, గురుప్రసాద్; అనిత, శారద తదితరులు పాల్గొన్నారు.




శిక్షణ ఇస్తున్న దృశ్యం

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

అనంతపురం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం పట్టణ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచనల మేరకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణం సలహా మేరకు ఆదివారం రోజు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా అనంతపురం పట్టణం బోయ వీధి, అంబేద్కర్ నగర్‌లో పట్టభద్రుల ఓటర్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ వలసిందిగా అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మార్కెట్ మహేష్, 20వ ఏరియా ఇన్‌చార్జ్ అండ్ టిడిపి డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ పి.ఎం.లక్ష్మిప్రసాద్, 21వ ఏరియా ఇన్‌చార్జ్ చెరుకుతోట పవన్‌కుమార్, 11వ డివిజన్ ఏరియా ఇన్‌చార్జ్ షేక్ ఇమ్రాన్, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

## టిడిపి అభ్యర్థి బూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధికమెజార్టీతో గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త
పశ్చిమ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు ఆదివారం సరిపూటి రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగో పాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 29వ డివిజన్‌లో జీసస్ నగర్ సాయినగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జ్ ఎన్‌బికె నారాయణ స్వామి జిల్లా అధికార ప్రతినిధి నారాయణస్వామి యాదవ్ సరిపూటి శ్రీకాంత్, నాగరాజునాయుడు, పత్తిపాటి మల్లిక(బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

## వన్ ర్యాంక్.. వన్ ఫెన్షన్ సాధన కోసం ఛలో ఢిల్లీ

### - మాజీ సైనిక సంఘం నేతలు

అనంతపురం సిటీ, మార్చి 5 ప్రభాతవార్త
వన్ ర్యాంక్ వన్ పెన్షన్ సాధన కొరకు మాజీ సైనికులు మార్చి 12న చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇండియన్ వెటరల్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ షేకన్న, మాజీ సైనికుల జిల్లా ప్రధాన కార్యదర్శి కెప్టెన్ ఉమా మహేశ్వర్‌రావులు పిలుపు నిచ్చారు. నగరంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం మాజీ సైనికుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ కొరకు దేశ వ్యా ప్తంగా మాజీ సైనికులు మార్చి 12న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ సైనిక సంఘం నేతలు నాగిరెడ్డి, హుస్సేన్, తిమ్మారెడ్డి, కుమారస్వా మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ సైనికుల సంఘం నేతలు

## అధైర్యపడకండి అండగా ఉంటాం

### - మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, మార్చి 5 ప్రభాతవార్త
ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రాప్తాడు మండల పరిధిలోనే గంగలకుంట గ్రామానికి చెందిన కపాడం పోతులయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఉదయం గంగలకుంట గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కపాడం పోతులయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చి మృతుడు కపాడం పోతులయ్య భార్యను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, సీనియర్ నాయకుడు సాకే చంద్ర, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బహిరంగ మద్యం పానంపై చర్యలు

అనంతపురం క్రైం, మార్చి 5 ప్రభాతవార్త
జిల్లాలోని పోలీసులు బహిరంగ మద్యపానంపై చర్యలు చేపట్టారు. జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధుల ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా బ్రీత్ అనలైజర్ యంత్రం ద్వారా వాహన చోదకులకు పరీక్షలు నిర్వహించి చర్యలు చేపట్టారు.


బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేస్తున్న పోలీసులు

# భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి ఓటేద్దాం

## - యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి ఓటు వేసి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని తరిమెల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టూమెన్‌కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, సాకే అనిల్, రమేష్‌రెడ్డి, నారాయణ స్వామి, కుమార్, పుల్లయ్య, శీనా, దండు హేమంత్, దండు రవి, వీరాంజినేయులు, దండు మురళీ, దండు రామస్వామి, సుశర్మ, సోమప్ప, సంజీవరా యుడు, విశ్వనాథ్, శంకర్, నల్లప్ప, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, బ్యాల్ల సుదర్శన్, బెస్త నారాయణస్వామి, శంకరయ్య, మహ్మద్ గౌస్, ప్రసాద్‌నాయక్, రంగ స్వామి, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

# ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం

## అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిద్దామని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుమ్మేపల్లి కల్లుమడి గ్రామ పంచాయితీల్లో అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటమడుగు కేశవరెడ్డి, ఎమ్మెల్సీ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలోపట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, నాగముని, దండు విజయ్‌కుమార్, దేగల శ్రీనివాసులు, దండే కృష్ణమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, కోయగూర పెద్దన్న, తరిమెల చిరంజీవి, నారాయణస్వామి, వెంకటేష్, దేగల రమేష్, దేగల కిరణ్, నల్లప్ప, వీరనారాయణ, ఎరిస్వామి, ఫకృద్దీన్, శశి నాయుడు, విజయ్, వేణుగోపాల్, శేఖర్, దేగల లక్ష్మయ్య, బాలరెడ్డి, భీమా రెడ్డి, నరసింహుడు, సురేష్, నరేంద్ర, నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న దేగల కృష్ణమూర్తి

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### - మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 5 ప్రభాతవార్త
వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి ఓటర్లను కోరారు. నగ రంలోని 24వ డివిజన్ పరిధిలోని ఎస్‌బిఐ కాలనీలో స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజి నేయులు, మాజీ కార్పోరేటర్ పోతులయ్యలతో కలిసి ఆదివారం ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన ఓటర్లకు కరపత్రాలను అందించి ప్రచారం నిర్వహించారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపడు తున్న నగర అభివృద్ధికి తోడుగా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు బెస్త తిరుపాల్, రామాంజి, హుస్సేన్, రాయుడు, శ్రీరాములు, రామ్మోహన్, దివాంజి, నాగేంద్ర, రవి, నారాయణ, చంద్రశేఖర్, ప్రవీణ్ విఠల్, బాలరెడ్డి, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

## ఎమ్మెల్సీలను గెలిపించుకుని అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదాం - కార్పోరేటర్ మీనాక్షమ్మ

అనంతపురం సిటీ, మార్చి 5 ప్రభాతవార్త
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తు న్న సంక్షేమ అభివృద్ధి పాలనలో భాగస్వామ్యం అవుదామని 26వ డివిజన్ కార్పోరేటర్ మీనాక్షమ్మ ఓటర్లను కోరారు. నగరంలోని 26వ డివిజన్ పరిధిలోని హమాలీ కాలనీలో ఆదివారం కార్పోరేటర్ మీనాక్షమ్మ డివిజన్ నేత నాగార్జునరెడ్డి లు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ రాయ లసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ చంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామకృష్ణ, వెంకటరెడ్డి, షేక్షావలి, అమర్, కిషోర్‌రెడ్డి, సంజీవరెడ్డి, క్రాంతి, రమణ, అనిల్, లక్ష్మిదేవి, వెంకట లక్ష్మిలతోపాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పోరేటర్ మీనాక్షమ్మ

# గుండెపోటుతో కళాకారుడు మృతి

బుక్కరాయసముద్రం, మార్చి 5 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల పరిధిలోని కె కె అగ్రహారం గ్రామానికి చెందిన కళాకారుడు ముంటిమడుగు పక్కీరప్ప(55) గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందాడు.బంధువులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు పక్కీరప్ప ఆటో తోలుకుంటు జీవనం సాగించేవాడు ఇతను పౌరానిక కళాకారుడు పౌరాని కలంలో అనే పాత్రలతో ప్రజల మన్నలను పొందేవాడు అంతేకాకుండ గ్రామంలోని శ్రీ లక్ష్మిన రసింహ కళాకారుల సంఘంలో సభ్యంగా కొనసాగుతు కళాకారులకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.శనివారం రాత్రి గుండెపోటు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించి చికిత్స నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడు మృతునికి భార్య చిన్ననాగమ్మ ముగ్గురు పిల్లలు ఇద్దరు కుమారులు,ఒక కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పో వడంతో కుటుంబ సభ్యులు దు:ఖసాగరంలో మునిగిపోయారు.మృతుని కుటు ంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి కళాకారులు గ్రామస్తులు కోరుచున్నారు.పక్కీరప్ప మృతదేహాన్ని తోటి కళాకారులు జూటూరు సంజప్ప,ప్రసిడెంటు కనుమ నారాయణస్వామి, గౌరవాధ్యక్షులు మేకల సుబ్బరాయుడు సంఘం సభ్యులు తదితిరులు పరామర్శించారు.


పక్కీరప్ప మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న కళాకారులు

## జోరుగా ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమాలు

### - టిడిపి అభ్యర్థిని గెలిపించండి - ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, మార్చి 5 ప్రభాతవార్త
గార్లదిన్నె మండలంలో పలు పంచాయితీ గ్రామంలో జోరుగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా మార్పు రావాలంటే యు వత, ఉద్యోగులు కలిసికట్టుగా వైసిపిని పట్టభద్ర ఎన్నికల్లో ఓడించే విధంగా ఉద్యమ రూపంలో ఓట్లు వేయాలని గార్లదిన్నె మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి ముంటి మడుగు శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం గార్లదిన్నె మం దలం గార్లదిన్నె పంచాయితీలో గ్రామంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. అనంత పురం, కడప, కర్నూలు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగో పాల్‌రెడ్డి గెలిపిం చాలని గ్రామాల్లోని నిరుద్యోగ యువత ఉద్యోగస్తులను కలిసి మీ అమూల్య మైన ఓటును టిడిపి బలపర్చిన అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుర్రం ఆది నారాయణ, మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ, కొడదల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆవుల శ్రీనివా సులు, అంజి, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీనాథ్ నాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్‌లో నాగభూషణ, ఐటిడిపి ఛాంపియన్ సింగనమల ప్రవీణ్ కుమార్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శి గుర్రం శీన, భూత్ ఇన్‌చార్జ్ సూరి, కొర్రపాటి శీను, వెంకటేష్, జాంగిర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు


## పలు వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

అనంతపురం క్రైం, మార్చి 5 ప్రభాతవార్త
జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం నాల్గవ పట్టణ పోలీ సులు ముగ్గురు మైనర్ల నుంచి రూ. 15 లక్షల విలువ చేసే 16 ద్విచక్ర వాహనాలు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. రికవరీ వాహనాల్లో అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్-11, అనంతపురం 3 టౌన్-01, అనంత పురం రూరల్ -01, పామిడి- 01, నందికొట్కూరు టౌన్02, కర్నూల్ టూ టౌన్‌కు చెందిన ఒక ఆటో కలవని పోలీసులు తెలిపారు. ఈ రికవరీలో నాల్గవ పట్టణ ఎస్సైలు గంగాధర్, చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న పోలీసులు

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సైనికుల్లా పని చేయాలి

### - ఎమ్మెల్సీ పివి సిద్దారెడ్డి


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ చంద్రారెడ్డి గెలుపునకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యేసిద్దారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 18, 34వ వార్డు పరిధిలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహిాచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మె ల్సీ ఎన్నికలకు పోలింగ్ అతి సమీపంలో ఉన్నందున ప్రతి ఒక్కరూ అభ్య ర్థులను ఒకటి రెండు సార్లు కలిసి ఓటర్లను ప్రభావ వంతం చేయాలని కోరారు.

## చింతమనేనిని మర్యాద పూర్వకంగా కలిసిన దేగల

శింగనమల, మార్చి 5 ప్రభాతవార్త
శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్సీ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్‌ను ఆదివారం అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరిం చారు. అనంతరం పూల బొకేను అందించారు. ఆయన వెంట టిడిపి నేతలు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, దండు విజయ్‌కుమార్, ఆకులేడు రహంతుల్లా, బండమీద పల్లి చంద్రాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి, శ్రీనివాసనాయక్, సుదర్శన్‌నాయక్, చిరంజీవి, ఫకృద్దీన్, గురుగుంట్ల నారాయణస్వామి, శివకుమార్, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, మట్లగొంది పుల్లయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.


చింతమనేని ప్రభాకర్‌ను సన్మానిస్తున్న దేగల కృష్ణమూర్తి

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన వక్ఫ్ బోర్డు చైర్మన్


వక్ఫ్ బోర్డు చైర్మన్ సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త
కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డిని ఆదివారం వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆయనను దుశ్శాలు వాతోసత్కరించారు. తనపై ఎంతో నమ్మకంతో విశ్వాసంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పదవికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూరుల్లా వెల్లడించారు.

## సెలవుపై వెళ్లిన గుత్తి ఏఎస్ డబ్ల్యూఓ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
గుత్తి ఏఎస్‌డబ్ల్యూఓ రాధిక గత నెల 20వ తేది నుంచి 90 రోజులపాటు చైల్డ్ కేర్ లీవ్ పై వెళ్లారు. తిరిగి ఆమె వచ్చేంత వరకు ఇన్‌చార్జ్ బాధితులను ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూఓ రామ్మోహన్‌కు అప్పగించారు. ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు.